'అమ్మ మాట.. అంగన్‌వాడీ బాట'

నస్రుల్లాబాద్‌లో ర్యాలీ నిర్వహిస్తున్న అంగన్‌వాడీ సిబ్బంది, చిన్నారులు

పెద్ద కొడప్‌గల్/నస్రుల్లాబాద్/నిజాంసాగర్/నాగిరెడ్డిపేట/బాన్సువాడ టౌన్, జూలై 16 : పెద్ద కొడప్‌గల్ మండల కేంద్రంలో అమ్మమాట.. అంగన్‌వాడీ బాట కార్యక్రమాన్ని స్థానిక ఐసీడీఎస్ సూపర్‌వైజర్ నసీమా ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. అంగన్‌వాడీ కేంద్రం లో అమ్మమాట.. అంగన్‌వాడీ బాటపై అవగాహన సదస్సు నిర్వహించారు. అనంతరం మండల కేంద్రంలోని ప్రధాన వీధుల నుంచి బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసీడీఎస్ సూపర్‌వైజర్ నసీమా మాట్లాడుతూ.. రెండు ఏండ్లు దాటిన పిల్లల పేర్లను ఇంటింటికీ వెళ్లి నమోదు చేసుకుంటామన్నారు. తమ పిల్లలను ప్రైవేట్ పాఠశాలలకు పంపకుండా అంగన్‌వాడీ కేంద్రాలకు పంపించాలని అన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు విజయ, పద్మ, ఆశ వర్కర్ హన్మవ్వ తదితరులు పాల్గొన్నారు. మన్యపూర్‌లో అంగన్‌వాడీ టీచర్ ప్రమీల అమ్మ మాట.. అంగన్‌వాడీ బాట కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ ఆయమ్మ, ఆశవర్కర్, పిల్లల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు. నస్రుల్లాబాద్, బీర్కూర్ మండలాల్లోని అన్ని గ్రామాల పరిధిలో అమ్మమాట అంగన్‌వాడీ బాట కార్యక్రమం నిర్వహించారు. ఈ నెల 20వ తేదీ వరకు కార్యక్రమం నిర్వహించనున్నట్లు అంగన్‌వాడీ సూపర్‌వైజర్ వాణి తెలిపారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు, ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు. మహ్మద్‌నగర్ మండలం గాలిపూర్‌లో అమ్మ మాట.. అంగన్‌వాడీ బాట కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో మహ్మద్‌నగర్ సెక్టర్ సూపర్ వైజర్, గాలిపూర్, మగ్దూంపూర్ అంగన్‌వాడీ టీచర్లు మనోహర, వజ్ర, సహాయకురాలు అన్వరి పాల్గొన్నారు. నాగిరెడ్డిపేట మండలం చీనూర్‌లో చిన్నారులను అంగన్‌వాడీ కేంద్రాల్లో చేర్చాలని కోరుతూ ర్యాలీ చేపట్టారు. కార్యక్రమంలో ఐకేపీ సీసీ రమేశ్, పంచాయతీ కార్యదర్శి సురేందర్, గ్రామ సమాఖ్య అధ్యక్షురాలు ఇందిర, వీవోఏ చంద్రశేఖర్‌రెడ్డి, అంగన్‌వాడీ కార్యకర్త శ్యామల తదితరులు ఉన్నారు. బాన్సువాడ పట్టణం పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రాల పనితీరుపై అవగాహన కార్యక్రమం నిర్వహించినట్లు సీడీపీవో కళావతి తెలిపారు. సంగమేశ్వరకాలనీలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. అంగన్‌వాడీ టీచర్లు మహాదేవి, బాలమణి, స్వరూప, అరుణ, ఇంద్రాణి, ఇమ్రాన, సరస్వతి పాల్గొన్నారు.

డ్రైనేజ్ నుంచి పైప్‌లైన్ తొలగింపు

నాగిరెడ్డిపేట, జూలై 16 : మండలంలోని వదలపర్తి గ్రామంలో డ్రైనేజ్‌లో నుంచి ఏర్పాటు చేసిన తాగునీటి పైప్‌లైన్‌ను మంగళవారం తొలగించారు. 'నమస్తే తెలంగాణ'లో ఈ నెల 14న 'డ్రైనేజీలో తాగునీటి పైప్‌లైన్' అనే కథనం ప్రచురితమైంది. దీంతో స్పందించిన అధికారులు మంగళవారం సీసీ రోడ్డుకు ఆనుకొని భూమిలో నుంచి పైప్‌లైను ఏర్పాటు చేసినట్లు పంచాయతీ కార్యదర్శి అజిముద్దీన్ తెలిపారు.

వదలపర్తిలో డ్రైనేజీ నుంచి పైప్‌లైన్ తొలగించిన దృశ్యం

నాణ్యమైన వస్తువులు మాత్రమే తీసుకోవాలి

- నాసికరం వస్తువులు సరఫరా చేస్తే పూర్తి బాధ్యత ప్రిన్సిపాల్‌దే
- కస్తూర్బా పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఆర్డీవో
- నాసిరకం వస్తువుల సరఫరాపై అసహనం
- బియ్యం మార్చాలని సివిల్ సప్లై అధికారులకు ఆదేశం
- విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలని సూచన

రికార్డులను పరిశీలిస్తున్న ఆర్డీవో రాథోడ్ రమేశ్

బాన్సువాడ రూరల్, జూలై 16 : నాణ్యమైన వస్తువులు మాత్రమే తీసుకోవాలని, నాసిరకం వస్తువులు సరఫరా చేస్తే తిరిగి పంపించాలని బాన్సువాడ ఆర్డీవో, మండల ప్రత్యేక అధికారి రాథోడ్ రమేశ్ అన్నారు. బాన్సువాడ మండలంలోని కొత్తాబాది కస్తూర్బా పాఠశాల/కళాశాలను మంగళవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుల హాజరు పట్టిక, వివిధ రకాల రికార్డులు, విద్యార్థులకు సరఫరా చేస్తున్న ఫుడ్‌ప్రొవిజన్స్ (ఆహార దినుసులు)ను పరిశీలించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం నాణ్యమైన వస్తువులను టెండర్‌దారులు సరఫరా చేయాల్సి ఉన్నా నాసిరకం వస్తువులు సరఫరా చేయడంపై అసహనం వ్యక్తం చేశారు. కాలం చెల్లిన వస్తువులు సరఫరా అయితే ప్రిన్సిపాల్ పూర్తి బాధ్యత వహించాలన్నారు. అనంతరం విద్యార్థులకు వండి పెడుతున్న భోజనాన్ని, పాఠశాలకు సరఫరా అవుతున్న బియ్యాన్ని పరిశీలించారు. బియ్యం బాగోలేక పోవడంతో మంచి బియ్యం సరఫరా చేయాలని సివిల్ సప్లై అధికారులను ఆదేశించారు. పాఠశాల పరిసరాలు ఎప్పటికప్పుడూ పరిశుభ్రంగా ఉంచేలా ప్రిన్సిపాల్ చర్యలు తీసుకోవాలని సూచించారు. పాఠశాలలో అందుతున్న సౌకర్యాలపై విద్యార్థులతో ఆరా తీశారు. అనంతరం పాఠశాల ఆవరణలో వనమహోత్సవ కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. ప్రిన్సిపాల్ విజయలత, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కూలీలు సమయపాలన పాటించాలి

నల్లమడుగులో మొక్కలు నాటుతున్న మండల ప్రత్యేకాధికారి రాజు

లింగంపేట, జూలై 16: ఉపాధి హామీ పథకంలో పనులు చేస్తున్న కూలీలు సమయవేళలు పాటించాలని జిల్లా విద్యాశాఖ అధికారి, మండల ప్రత్యేక అధికారి రాజు సూచించారు. మంగళవారం ఆయన మండలంలోని నల్లమడుగు గ్రామాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన కూలీలతో మాట్లాడారు. కూలీలు కొలతల ప్రకారం పనులు చేయడంతో పాటు సమయవేళలు పాటిస్తే కూలీ గిట్టుబాటు అవుతుందని సూచించారు. వర్షాలు కురుస్తున్నందున మొక్కలు నాటడానికి గుంతలు సిద్ధం చేయాలని క్షేత్ర సహాయకుడిని ఆదేశించారు. అనంతరం గ్రామంలో ఏర్పాటు చేసిన నర్సరీని పరిశీలించా రు. మొక్కలు ఎండిపోకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆయన వెంట ఏపీఎం చామంతి శ్రీనివాస్, సీసీ శ్రావణ్, ఉపాధి హామీ పథకం క్షేత్ర సహాయకుడు చందర్, ఉపాధి కూలీలు ఉన్నారు.

పంటల పరిశీలన

రాజంపేట్, జూలై 16 : మండల కేంద్రంలో పంటలను మండల వ్యవసాయాధికారిణి సుప్రజ్యోతి పరిశీలించారు. సోయా పంటను ఆశించే బీహార్ గొంగళి పురుగు, శనగపచ్చ పురుగు నివారణకు కోరిఫైరిపాస్ 20 ఈసీ 1.5 లీటరు ఒక ఎకరానికి పిచికారీ చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఏఈవో శ్రీకాంత్, రైతులు పాల్గొన్నారు.

రేషన్ షాపుల కోసం దరఖాస్తుల ఆహ్వానం

ఎల్లారెడ్డి/బాన్సువాడ, జూలై 16: రేషన్ షాపుల కోసం దరఖాస్తు చేసుకోవాలని అధికారులు మంగళవారం వేర్వేరు ప్రకటనలో తెలిపా రు. ఎల్లారెడ్డి రెవెన్యూ డివిజన్ పరిధిలో ఖాళీగా ఉన్న ఎనిమిది, బాన్సువాడ డివిజన్‌లోని బాన్సువాడ, నస్రుల్లాబాద్, బీర్కూర్, బిచ్కుంద, మద్నూర్, మహ్మద్‌నగర్, పెద్ద కొడప్‌గల్, జుక్కల్, నిజాంసాగర్, డోంగ్లీ మండలాల్లోని ఆయా గ్రామాల్లో ఖాళీగా ఉన్న 28 రేషన్ షాపుల డీలర్ షిప్ కోసం దరఖాస్తులు చేసుకోవాలని ఆర్డీవో మన్నె ప్రభాకర్, బాన్సువాడ ఆర్డీవో రాథోడ్ రమేశ్ వేర్వేరు ప్రకటన లో పేర్కొన్నారు. ఎల్లారెడ్డి మండలంలోని తిమ్మారెడ్డి, జానకంపల్లి కుర్దు, లింగంపేట మండలంలోని పోల్కంపేట, నాగిరెడ్డి పేట మం డలంలోని గోలి లింగాల, మాల్తుమ్మెద, వదల్ పర్తి, జలాల్‌పూర్, తాండూర్ గ్రామాల్లో ఉన్న రేషన్ షాపులకు అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. దరఖాస్తు చేసుకునే వారు కనీసం పదో తరగతి పాసై ఉండాలని, పూర్తి వివరాలకు ఆర్డీవో కార్యాలయంలో సంప్రదించాలని ఆయన సూచించారు.

అంగన్‌వాడీలను సందర్శించిన యూనిసెఫ్ బృందం

కాయితీ తండాలో అంగన్‌వాడీ కేంద్రాన్ని పరిశీలిస్తున్న యూనిసెఫ్ బృందం సభ్యులు

గాంధారి, జూలై 16: మండల కేంద్రంతో పాటు కాయితీ తండా, రాంపుర గడ్డ గ్రామాల్లోని అంగన్‌వాడీ కేంద్రాలను యూనిసెఫ్ బృందం సభ్యులు మంగళవారం పరిశీలించారు. ఇంటింటికీ తిరుగుతూ అంగన్‌వాడీ కేంద్రాల్లో గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు అందిస్తున్న ఆహారంతోపాటు వ్యక్తిగత పరిశుభ్రత గురించి అడిగి తెలుసుకొన్నారు. అంగన్‌వాడీ కేంద్రంలో అందిస్తున్న పౌష్టికాహారాన్ని బాలింతలు, గర్భిణులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో యూనిసెఫ్ అధికారులు శృతి, ప్రసాద్, రవికాంత్, సీమా, బాలాజీ, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ వినోది, అంగన్‌వాడీ టీచర్లు ఉన్నారు.

మాజీ ఎమ్మెల్యేకు ఆహ్వాన పత్రిక అందజేత

గంప గోవర్ధన్‌కు ఆహ్వాన పత్రికను అందజేస్తున్న ఆలయ ఉత్సవ కమిటీ ప్రతినిధులు

దోమకొండ, జూలై 16 : దోమకొండ మండల కేంద్రంలో ఆదివారం నిర్వహించే మహంకాళి అమ్మవారి బోనాల పండుగకు రావాలని మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ కు ఆహ్వాన పత్రికను మంగళవారం ఆలయ ఉత్సవ కమిటీ ప్రతినిధులు అందజేశారు. అలాగే ప్రముఖ వ్యాపారవేత్త తిమ్మయ్యగారి సుభాష్‌రెడ్డికి బోనాల పండుగ ఆహ్వాన పత్రిక అందజేసినట్లు ప్రతినిధులు తెలిపారు. కార్యక్రమంలో ఆలయ ఉత్సవ కమిటీ ప్రతినిధులు పాలకుర్తి శేఖర్, రాజిరెడ్డి, నవీన్‌కుమార్, రాజయ్య, కుంచాల శేఖర్, రమేశ్, నాగరాజ్, కిషన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గజ్యానాయక్‌తండా తైబజార్ వేలం

మాచారెడ్డి, జూలై 16 : మండలంలోని గజ్యానాయక్ తండా, ఎక్స్‌రోడ్‌లోని డెయిలీ, వీక్లిమార్కెట్‌కు సంబంధించి మంగళవారం తైబజార్ వేలం నిర్వహించారు. ఎంపీడీవో గోపీబాబు, గజ్యానాయక్‌తండా జీపీ ప్రత్యేక అధికారి భిక్షపతి ఆధ్వర్యంలో వేలం నిర్వహించగా గ్రామానికి చెందిన లావుడ్యా ప్రకాశ్ రూ.6.12 లక్షలకు వేలంలో దక్కించుకున్నాడు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రిజ్వాన, గ్రామస్తులు పాల్గొన్నారు.

అదనపు గదులను నిర్మించాలి

కామారెడ్డి, జూలై 16 : ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు సరిపడా తరగతి గదులను నిర్మించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు అరుణ్ అన్నారు. కామారెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మొదటి సంవత్సరం విద్యార్థులకు స్వాగత సభను ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వెంటనే గదుల నిర్మాణం చేపట్టి ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు మణికర, నాయకులు రాహుల్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

ఎల్లారెడ్డిలో పాండురంగ ఉత్సవాలు

ఎల్లారెడ్డి రూరల్, జూలై 16: పట్టణంలోని బిందర్ మందిరంలో తొలి ఏకాదశి సందర్భంగా పాండురంగ ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. మూడు రోజులపాటు నిర్వహించనున్న ఈ ఉత్సవాల్లో భాగంగా మంగళవారం వేదపండితుడు ప్రణయ్ జోషి, ఆలయ ధర్మకర్త వంగపల్లి నాగభూషణం, కాశీనాథ్ ఆధ్వర్యంలో ఉదయం నుంచి ప్రత్యేక పూజా కార్యక్రమాలు కొనసాగాయి. సాయంత్రం పురుష సూక్త విధాన పూజలు, మహామంగళహారతి, మంత్ర పుష్పం, తీర్థ ప్రసాద వితరణ, రాత్రి భజన కార్యక్రమం ఉంటుందని పూజారి తెలిపారు.

ట్రిపుల్ ఐటీకి ఎంపిక

డోంగ్లీ, జూలై 16 : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని లక్ష్మి పదో తరగతిలో 9.8 జీపీఏరాగా బాసర ట్రిపుల్ ఐటీకి ఎంపికైంది. దీంతో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్, ఉపాధ్యాయుడు సునిల్ అభినందించారు. డోంగ్లీ గ్రామానికి చెందిన లక్ష్మి తల్లిదండ్రులు వ్యవసాయ కులీలుగా పనిచేస్తారు. ట్రిపుల్ ఐటీలో సీటు రావడంతో తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.

మాచాపూర్‌ను సందర్శించిన ప్రత్యేకాధికారి

మొక్కను నాటుతున్న స్పెషల్ ఆఫీసర్ ప్రభాకర్

ఎల్లారెడ్డి రూరల్, జూలై 16: మండలంలోని మచాపూర్ గ్రామాన్ని మంగళవారం ఆర్డీవో, ప్రత్యేకాధికారి మన్నె ప్రభాకర్ మంగళవారం సందర్శించారు. వన మహోత్సవంలో భాగంగా బృహత్ పల్లెప్రకృతి వనంలో ఎంపీవో ప్రకాశ్‌తో కలిసి మొక్కలు నాటారు. నాటిన మొక్కలను సంరక్షించాలని పంచాయతీ కార్యదర్శికి సూచించారు. మాచాపూర్ బృహత్ పల్లెప్రకృతి వనంలో 300 మొక్కలను నాటారు. అనంతరం గ్రామంలోని ప్రాథమిక, ఉన్నత పాఠశాలలో కొనసాగుతున్న అమ్మ ఆదర్శ పాఠశాల పనులను పరిశీలించి, పలు సూచనలు చేశారు. పనులు త్వరగా పూర్తిచేయాలని సూచించారు. ఆయన వెంట ఎంపీవో ప్రకాశ్, పంచాయతీ కార్యదర్శి రమేశ్ తదితరులున్నారు.

క్రీడాపరికరాల అందజేత

బీబీపేట్, జూలై 16 : కేరళ రాష్ట్రంలోని కొల్లంలో ఈ నెల 19 నుంచి 26వ తేదీ వరకు నిర్వహించనున్న ఇండియా సౌత్ జోన్ హాకీ చాంపియన్ షిప్-2024 పోటీలకు కామారెడ్డి జిల్లా గర్గుల్ గ్రామ నుంచి నలుగురు క్రీడాకారులు ఎంపికయ్యారు. బాలుర విభాగంలో దినేశ్, తులసీకుమార్, బాలికల విభాగంలో వీణ, భవాని ఎంపికయ్యారు. వారికి క్రీడా పరికరాలు లేవు. దీంతో గర్గుల్ గ్రామానికి చెందిన మన ఊరు ఫౌండేషన్ టీమ్ బీబీపేట్ మండలంలోని జనగామ గ్రామానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త తిమ్మయ్యగారి సుభాష్‌రెడ్డిని సంప్రదించారు. మంగళవారం క్రీడా కారులకు రూ.40 వేల విలువైన క్రీడాపరికరాలను అందజేసినట్లు తెలిపారు.

నమస్తే తెలంగాణ CLASSIFIEDS క్లాసిఫైడ్స్

CHANGE OF NAME
★I, SAMA SAYANDHER GOUD, S/o. SAMA MALKA GOUD, R/o.H.No.5-35/1, Surbiryal, (M) Armoor, (D) Nzb. Changed my Name as SAMA SAYENDHER GOUD
NTZ-340182

CHANGE OF NAME
★I, ANNAPURNA W/o. SAMA SAYENDHER, R/o.H.No.5-35/1, Surbiryal, (M) Armoor, (D) Nzb. Changed my Surname /Name as SAMA ANNAPURNA
NTZ-340182

OLD AGE HOME
★ఒమేగా హోంకేర్: వంట, ఇంటిపని, వృద్ధులకు, పేషెంట్లను, చిన్నపిల్లలను 24 గం|| చూసుకొనుటకు మీ ఇంటివద్దకే Sr. కేర్‌టేకర్స్‌ని పంపబడును, హైదరాబాద్. 8977639664, 8977639665.
NT-325763-All

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల క్లాసిఫైడ్స్ 200/- మాత్రమే.
ప్రతి అదనపు లైనుకు 50/- మాత్రమే
"పేరు మార్పిడి" ప్రకటన
4 లైన్లకు 250/-
ప్రతి అదనపు లైనుకు 50/- మాత్రమే

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నాగన్న బావిని శుభ్రం చేసిన కూలీలు

నాగన్న బావిలో మట్టిని తొలగిస్తున్న కూలీలు

లింగంపేట, జూలై 16: మండల కేంద్రంలోని నాగన్న బావి పరిసరాలను కూలీలు శుభ్రం చేసినట్లు ఎంపీడీవో నరేశ్ తెలిపారు. మంగళవారం నాగన్న బావి వద్ద చేపడుతున్న పనులను ఆయన పరిశీలించారు. నాగన్న బావి పరిసరాలలో పిచ్చి మొక్కలను తొలగించినట్లు తెలిపారు. అలాగే బావిపై భాగంలో ఉన్న చెత్త, మట్టిని తొలగించినట్లు ఆయన తెలిపారు.

జీవితంపై విరక్తి చెంది వృద్ధురాలి ఆత్మహత్య

బాన్సువాడ, జూలై 16 : పట్టణానికి చెందిన రెంజర్ల గంగవ్వ(70) అనే వృద్ధురాలు జీవితంపై విరక్తిచెంది ఆత్మహత్య చేసుకున్నట్లు పట్టణ సీఐ కృష్ణ మంగళవారం తెలిపారు. సీఐ తెలిపిన వివరాల ప్రకారం.. వృద్ధురాలు అనారోగ్యం బారిన పడడంతో జీవితంపై విరక్తిచెంది వారం రోజుల క్రితం బాన్సువాడ పెద్ద పూల్‌లో దూకింది. చుట్టు పక్కల వారు గమనించి వృద్ధురాలిని కాపాడారు. మంగళవారం ఉదయం 8 గంటల ప్రాంతంలో గంగవ్వ మృతదేహం మంజీరానది ఒడ్డున తేలింది. కుమారుడు రెంజర్ల హన్మాండ్లు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.

కల్కి చెరువులో పడి వ్యక్తి మృతి

బాన్సువాడ, జూలై 16 : పట్టణంలోని కసాబ్‌గల్లీకి చెందిన మహ్మద్ ఇక్బాల్(55) బాన్సువాడ కల్కి చెరువులో పడి మృతి చెందాడని పట్టణ సీఐ కృష్ణ తెలిపారు. సీఐ తెలిపిన వివరాల ప్రకారం.. కసాబ్‌గల్లీకి చెందిన మహ్మద్ ఇక్బాల్ కూలీ పనిచేసే వాడని, ఎప్పటిలాగే ఈ నెల 15న ఉదయం ఇంటి నుంచి బయటికి వెళ్లి తిరిగి రాలేదన్నారు. రాత్రి 7 గంటలు దాటినా ఇంటికి రాలేదు. చుట్టుపక్కల, బంధువుల ఇండ్లల్లో వెతికిన ఆచూకీ లభించలేదన్నారు. మంగళవారం మహ్మద్ ఇక్బాల్ కుమారుడు అవేజ్ స్నేహితులతో కలిసి కల్కి చెరువు వైపు వెళ్లి చూడగా కట్టమెట్టకు ఆనుకొని మహ్మద్ ఇక్బాల్ మృతదేహం తేలిఉందని తెలిపారు. కుమారుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

రాత్రి, పగలూ వెలుగుతున్న లైట్లు



పట్టణంలోని బస్టాండ్ ఎదురుగా పట్టపగలు వెలుగుతున్న వీధి లైట్లు

కామారెడ్డి, జూలై 16 : జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్ ఆవరణలో పట్టపగలే వీధిలైట్లు వెలుగుతున్నాయి. మధ్యాహ్నం 12 గంటలైనా లైట్లను ఆఫ్ చేయడం లేదు. కాలనీల్లో లైట్లను వేసి సిబ్బంది మరిచిపోతున్నారు. లైట్లు వెలుగుతున్నాయని కాలనీ వాసులు చెప్పినా మున్సిపల్ అధికారులు పట్టించుకోవడం లేదని పలువురు చర్చించుకుంటున్నారు. ఇకనైనా అధికారులు స్పందించి ఉదయం 6 గంటల వరకు లైట్లు ఆఫ్ చేయాలని స్థానికులు కోరుతున్నారు.

భూగర్భ జలాల పెంపునకు కృషి చేయాలి

అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి

మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి

కామారెడ్డి, జూలై 16 : జిల్లాలో భూగర్భ జలాల పెంపునకు అధికారులు కృషి చేయాలని అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. భూగర్భ జలాల పెంపునకు వివిధ శాఖల ద్వారా చేపట్టిన ఇంకుడు గుంతలు, పర్క్యులేషన్ ట్యాంకులు, చెక్ డ్యాములు, కాంటూర్ కందకాల నిర్మాణ పనులను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా నోడల్ అధికారులు పరిశీ లించారు. కామారెడ్డి కలెక్టరేట్‌లో మంగళవారం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన జలశక్తి అభియాన్, వర్షపు నీటిని ఒడిసి పట్టు 2024, జలశక్తి కార్యక్రమం కింద చేపట్టిన పనులను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా డీఎఫ్‌వో నిఖిత కేంద్ర అధికారులకు వివరించారు. జిల్లాలో చేపట్టిన పనులను పరిశీలించేందుకు సెంట్రల్ నోడల్ అధికారులను నియమించారు. డిప్యూటీ సెక్రటరీ బెంజిమెన్ కరుణాకర్‌ను మినిస్ట్రీ ఆఫ్ పవర్ నోడల్ అధికారిగా నియమించారు. వీరితోపాటు కేంద్ర భూగర్భ నీటి శాఖ సీనియర్ శాస్త్రవేత్త అథర్వ, కృష్ణపవర్‌తో కలిసి జిల్లాలో ఈ నెల 18 వరకు జల శక్తి అభియాన్ కార్యక్రమంలో వివిధ శాఖల ద్వారా చేపట్టిన పనులను పరిశీలించనున్నారు. కార్యక్రమంలో డీఆర్డీవో చందర్, జిల్లా భూగర్భ జలాల అధికారి సతీశ్‌యాదవ్, అధికారులు పాల్గొన్నారు.

సదాశివనగర్ మండల కేంద్రంలో..

రామారెడ్డి, జూలై 16 : కేంద్ర జలశక్తి బృందం డిప్యూటీ సెక్రటరీ కరుణాకర్‌తోపాటు శాస్త్రవేత్తలు సదాశివనగర్ మండల కేంద్రంలోని కొత్త చెరువు పైన గతంలో నాటిన ఈత చెట్లను, పూడికతీత పనులను పరిశీలించారు. అనంతరం వారికి పలువురు ఎన్‌ఆర్‌ఈజీఎస్ అధికారులు పుష్పగుచ్ఛం అందజేసి శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో డీఆర్డీవో అదనపు పీడీ వామన్‌రావు, ఫైనాన్స్ మేనేజర్ రామ్ నారాయణ, హరి, మండల ఎంపీడీవో సంతోష్, ఏపీవో మధు తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి

ఎల్లారెడ్డి కేజీబీవీ పాఠశాలలో విద్యార్థినులతో మాట్లాడుతున్న ఆరోగ్య బోధకుడు దస్తీరాం

ఎల్లారెడ్డి రూరల్, జూలై 16: వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత తప్పనిసరిగా పాటించాలని డివిజన్ ఆరోగ్య బోధకుడు దస్తీరాం సూచించారు. ఎల్లారెడ్డి పట్టణంలోని కస్తూర్బా పాఠశాలలో మంగళవారం ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన పలు సలహాలు, సూచనలు చేశారు. సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఆహారపు అలవాట్లను కూడా మార్చుకోవాలన్నారు. ప్రతిరోజూ గుడ్డు, గ్లాసు పాలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రత్యేకాధికారిణి వీణాబాయి, అధ్యాపకులు ప్రణీత, సాయిదివ్య, ఉపాధ్యాయులు డాక్టర్ అంజనా మూర్తి, స్రవంతి, ఆరోగ్య కార్యకర్త సరిత, ఆశ కార్యకర్త అంజమ్మ, విద్యార్థినులు పాల్గొన్నారు.

చిత్తడిగా మారిన చద్మల్ రోడ్డు..



మైనింగ్ లారీలు తిరగడంతో బురదగా మారిన చద్మల్ రోడ్డు

గాంధారి, జూలై 16: మండలంలోని చద్మల్ తండా సమీపంలోని మూల మలుపు వద్ద తారు రోడ్డు చిత్తడిగా మారింది. దీంతో ఈ రోడ్డుపై వెళ్లే ద్విచక్ర వాహనదారులు అదుపుతప్పి కిందపడుతున్నారు. చద్మల్ తండా సమీపంలో గుట్టపై నుంచి ,మైనింగ్ మట్టిని తరలించడానికి ప్రతిరోజూ పదుల సంఖ్యలో లారీలు రాకపోకలు సాగిస్తున్నాయి. దీంతోపాటు మూల మలుపు వద్ద ఏర్పాటు చేసిన ధర్మకాంటలోకి పదుల సంఖ్యలో లారీలు వస్తుండడంతో రోడ్లపై మట్టిపేరుకుపోతున్నది. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు రోడ్డు చిత్తడిగా మారుతోంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి రోడ్డు పైన పేరుకుపోయిన మట్టిని తొలగించాలని మండలవాసులు కోరుతున్నారు.

గ్రామాల్లో మొక్కల పంపిణీ

లింగంపేట, జూలై 16: మండలంలోని శెట్పల్లి, శెట్పల్లిసంగారెడ్డి గ్రామాల్లో మొక్కలు పంపిణీ చేసినట్లు ఎంపీడీవో నరేశ్ తెలిపారు. వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా గ్రామాల్లో ఉపాధి హామీ పథకం కూలీలు మొక్కలు నాటుతున్నట్లు తెలిపారు. అలాగే ఇండ్ల వద్ద నాటడానికి మొక్కలను పంపిణీ చేస్తున్నట్లు వివరించారు. మండలంలోని శెట్పల్లిసంగారెడ్డి, శెట్పల్లి గ్రామాల్లో చేపడుతున్న వన మహోత్సం కార్యాక్రమాన్ని పరిశీలించినట్లు తెలిపారు. రెండు గ్రామాల్లో మొక్కల పంపిణీ చేపట్టినట్లు ఆయన వెల్లడించారు. ఆయన వెంట ఉపాధి హామీ పథకం క్షేత్ర సహాయకులతో పాటు పంచాయతీ కార్యదర్శులు ఉన్నారు.

వృద్ధులకు దుప్పట్లు..

రామారెడ్డి, జూలై 16 : రామారెడ్డి మండలం మద్దికుంట శివారులో ఉన్న స్వయంబు బుగ్గ రామలింగేశ్వర స్వామి ఆలయంలోని వృద్ధాశ్రమంలో ఉన్న వృద్ధులకు ఇన్‌స్పైర్ సొసైటీ ఫర్ రూరల్ డెవలప్‌మెంట్ కామారెడ్డి ఆధ్వర్యంలో దుప్పట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు శివాజీరావు, రుస్తుం, సంతోష్, విఠల్‌రావు, ఆలయ పూజారులు గణేశ్, బాలు తదితరులు పాల్గొన్నారు.

సదస్సును విజయవంతం చేయండి

బిచ్కుంద, జూలై 16 : ఈ నెల 19న నిర్వహించే చలో యదగిరిగుట్ట రాష్ట్ర సదస్సును విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు భూమయ్య కోరారు. యదగిరిగుట్టలో నిర్వహించే సదస్సుకు 33 జిల్లాల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, మండల ఇన్‌చార్జిలు, గ్రామశాఖ అధ్యక్షులు లక్ష్మి ఫంక్షన్ హాల్‌లో నిర్వహించే సభకు హాజరు కావాలని కోరారు.

దాబా హోటళ్లపై ఎక్సైజ్ అధికారుల దాడులు



భిక్కనూరులో దాబా హోటల్‌ను తనిఖీ చేస్తున్నా ఎక్సైజ్ పోలీసులు

భిక్కనూరు, జులై 16: మండల కేంద్రంలోని దాబా హోటళ్లలో ఎక్సైజ్ అధికారులు మంగళవారం దాడులు నిర్వహించారు. ఇతర రాష్ట్రాల నుంచి మద్యం సరఫరా అవుతున్న నేపథ్యంలో తనిఖీలు చేపట్టామని ఎక్సైజ్ అధికారులు తెలిపారు. దాబా హోటళ్లలో మద్యం సిట్టింగ్‌లు ఏర్పాటు చేయవద్దని సూచించారు. తనిఖీల విషయం తెలుసుకున్న ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శంకర్, నాయకులు లక్ష్మణ్, రవి, బాల్‌రాజు వెంటనే ఎక్సైజ్ అధికారుల వద్దకు వెళ్లి కల్తీకల్లు విక్రయాలపై నిలదీశారు. మండల కేంద్రంతోపాటు పలు గ్రామాల్లో కల్తీకల్లు విక్రయిస్తున్నారని, దీంతో ప్రజలు అనారోగ్యం పాలవుతున్నారని తెలిపారు. కల్తీ కల్లు విక్రయాలను వెంటనే అరికట్టాలని డిమాండ్ చేశారు.లేనిపక్షంలో ఎక్సైజ్ కార్యాలయం ఎదుట ఆందోళన చేస్తామని హెచ్చరించారు.